


# విశ్వంవాయిస్


అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 136 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 26 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


## గ్లోబల్ లీడర్, జమిలితో మేలు



### రాష్ట్రపతి ద్రౌపది

### రిపబ్లిక్ డే స్పీచ్

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని పేర్కొన్నారు. రాజ్యాంగం అమల్లోకి వెచ్చి 75 ఏళ్లు పూర్తయ్యాయన్నారు. దేశం మొత్తం గర్వించదగిన సందర్భమని అన్నారు. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు. భరత మాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ

మిగతా 2

## ఇక్కడ కొడితే హస్తిన గెలిచినట్లే..!



### గేమ్ ఛేంజర్ సీట్లు ఇవే

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు గడువు దగ్గరపడుతోంది. మరో 10 రోజుల్లో ఢిల్లీ అసెంబ్లీలోని 70 సీట్లకు ఎన్నికలు జరగబోతున్నాయి. వీటిలో తాడో పేడో తేల్చుకునేందుకు ఆప్, బీజేపీ సర్వశక్తులొడ్డుతున్నాయి. చాలా తక్కువ సీట్లతో అధికార పీఠం మారిపోయే అవకాశం ఉండటంతో ఏ రిస్క్ తీసుకునేందుకు ఇరు పార్టీలు ఇష్టపడటం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో వీరికి ఓ 20 సీట్లు మాత్రం టెన్షన్ పెంచేస్తున్నాయి. వీటిలో ఏమాత్రం తేడా వచ్చినా ఢిల్లీ పీఠం ప్రత్యర్థులకు వెళ్లిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల చరిత్ర చూస్తే 18-21 సీట్లలో మెజార్టీ మార్జిన్ చాలా తక్కువగా ఉంటుంది. అంటే

మిగతా 2


## పద్మ' అవార్డులు పూర్తి జాబితా !




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డుల గ్రహీతల జాబితాను ప్రకటించింది. ఇందులో బ్రెజిల్ వేదాంత గురు, కువైట్ యోగా ట్రైనర్, నేపాల్ జానపద గాయకుడితో పాటు గోవాకు చెందిన 100 ఏళ్ల స్వాతంత్ర్య సమరయోధుడు పద్మశ్రీ అవార్డు జాబితాలో ఉన్నారు. ఇదే సమయంలో.. తోలుబొమ్మలాటలో ఓ మహిళ పద్మ శ్రీ అవార్డు అందుకోనున్నారు! అవును... 2025 గణతంత్ర దినోత్సవం వేళ పద్మ పురస్కారాలను ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఈ సందర్భంగా.. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. ఈ జాబితాలో ఏపీ నుంచి కళల విభాగంలో

మిగతా 2

# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం



- రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్ తో చర్చించాం
- పెట్టుబడులకు నెట్వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడింది
- వ్యవస్థలను విధ్వంసం చేసినవాళ్లు మాపై విమర్శలా?
- దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నాం. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించాం. దావోస్ పర్యటన విజయవంతమైంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయి. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన

మిగతా 2

# పవన్‌కు ఢిల్లీ పిలుపు

## కీలక ప్రతిపాదన- బీజేపీ మార్క్ గేమ్..!!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాల్లో కొత్త గేమ్ మొదలైంది. ఢిల్లీ కేంద్రంగా వేగంగా సమీకరణాలు మారుతున్నాయి. వైసీపీ లో నెంబర్ టూ గా ఉన్న విజయ సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. ఈ నిర్ణయం వెనుక ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకున్నాయి. సాయిరెడ్డి రాజీనామాతో బీజేపీ ఆపరేషన్ ఏపీ మొదలు పెట్టింది. కూటమిలో ఉంటూనే బలం పెంచుకోవటం కోసం మెగా వ్యూహం అమలు చేస్తోంది. అందులో భాగంగా పవన్ కు ఢిల్లీ పిలుపు వచ్చినట్లు సమాచారం. కీలక ప్రతిపాదనకు సిద్దమైంది. పవన్ అంగీకరిస్తే రెండు రోజుల్లో రాజకీయంగా కీలక నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఏపీలో ఎదగటానికి ఇదే సరైన

మిగతా 2

# మహారాష్ట్రలో కొత్త వైరస్ కలకలం

## పెరుగుతున్న కేసులు.. లక్షణాలివే!



**ముంబై :** వైరస్ అనే పదం వినిపిస్తేనే ప్రపంచం ఒక్కసారిగా ఉలిక్కిపడుతుంటుంది. గత చేదు జ్ఞాపకాలు అలాంటివి అవ్వడమే అందుకు కారణం. ఈ క్రమంలో తాజాగా మహారాష్ట్రలో కొత్త వైరస్ వ్యాప్తి ఒకటి తీవ్ర కలకలం సృష్టిస్తోందని అంటున్నారు. ఈ సమయంలో ఈ వైరస్ బారిన పడిన బాధితుల సంఖ్య 71 కాగా.. అందులో 14 మంది వెంటిలేటర్ పై ఉన్నట్లు చెబుతున్నారు. అవును... మీడియాలో వస్తోన్న కథనాల ప్రకారం మహారాష్ట్రలో కొత్త వైరస్ ఒకటి కలకలం రేపుతోంది. ఇందులో భాగంగా... పూణేలో అరుదైన న్యూరోలాజికల్ డిజార్డర్ గులియన్ బారే సిండ్రోమ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఈ సమయంలో ఆ కేసుల సంఖ్య 71కి చేరిందని అంటున్నారు. వీరిలో 47 మంది

మిగతా 2

### సాయిరెడ్డి రాజీనామా

# చిన్న విషయం కాదు

## షర్మిల ఇంట్రస్టింగ్ కామెంట్స్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ కీలక నేత, జగన్ కు అత్యంత సన్నిహితుడైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పడం ఇప్పుడు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ పరిణామంపై ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఈ సమయంలో విజయసాయిరెడ్డి రాజీనామాపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల స్పందించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవును

మిగతా 2

### వైసీపీ సంక్షోభం..

# టీడీపీకి కాదు అనుకూలం ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అంటే వైసీపీని టార్గెట్ చేసింది ఇక్కడ బీజేపీ అని అర్థం అవుతోంది. బీజేపీకి రాజ్యసభలో బలం పెరగాలి. ఆ పార్టీకి కీలకమైన బిల్లులు అక్కడ ఆమోదం పొందాలి. వైసీపీలో పెను రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఉన్నట్లుండి వైసీపీలో నంబర్ టూగా ఉన్న సీనియర్ మోస్ట్ లీడర్ అయిన వి విజయసాయిరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. అది కూడా మూడున్నరేళ్ల పదవీకాలం ఉండగా ఆయన ఈ పని చేయడం అంటే రాజకీయం పట్ల ఆ మాత్రం ఈ మాత్రం ఆసక్తి ఉన్న వారికే షాక్ ని తినిపించింది. ఒక్క రోజు పదవి కోసం ఎంతగా రాజకీయ యుద్ధాలు జరుగుతాయో అందరికీ తెలిసిందే. అలాంటిది పెద్దల సభలో

మిగతా 2

### ప్రజాస్వామ్యానికి

# ఓటు హక్కు పునాది

## జిల్లా కలెక్టర్ అర్. మహేష్ కుమార్




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతదేశ ప్రజాస్వా మ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక పోషిస్తాయని ప్రజాస్వా మ్యానికి పునాది ఓటు హక్కు అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక భట్లపాలెం బి.వి.సి. ఇంజనీరింగ్ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం(ఎన్.వి.డి) ఘనంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిడవిల్లా లంటే అర్హులైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తల రాతలు మార్చే శక్తి ఓటు హక్కుకు ఉందన్నారు ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి వ్యక్తి ఎలాంటి బేద భావాలు లేకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించేది ఓటరు లేనన్నారు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి స్ఫూర్తిని నింపేందుకు ఏటా జనవరి 25న ఎన్వి డి నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థలకైనా ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్ర మాలను అమలు చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రధాన రక్షణ ఎన్నికల సంఘం అని, ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి ఓటరులందరూ

మిగతా 2

### సాయిరెడ్డి పార్టీ కోసం

# ఇల్లు, ఆఫీసు అమ్ముకున్నాడు

## ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు కీలకవ్యాఖ్యలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డిపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు కీలకవ్యాఖ్యలు చేశారు. ఎప్పుడు ఉప్పు-నిప్పులా ఉండే తమ మధ్య ఒకప్పుడు మంచి అనుబంధం ఉండేదని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా విజయసాయి రెడ్డిని విభేదించినానని, వ్యక్తిగతంగా విజయసాయిరెడ్డి మంచి వ్యక్తంటూ సర్టిఫికెట్ ఇచ్చారు. అంతేకాకుండా

మిగతా 2

### చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై

# కేఏ పాల్ ఘాటు వ్యాఖ్యలు!




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** మెగా స్టార్ చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల పై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ మరోసారి విరుచుకుపడ్డారు. అంశం ఏదైనా, సందర్భంగా మరేదైనా పవన్ ప్రస్థావన వస్తే అంతెత్తున విరుచుకుపడే పాల్.. తాజాగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 500 కోట్ల రూపాయలు అప్పు చేయడం, అందులో డిప్యూటీ సీఎం పాత్రపైనా ఫైర్ అయ్యారు. అవును... చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పై కేఏ పాల్ విచురుకుపడ్డారు. ఈ గ్యాప్ లో సీఎం చంద్రబాబుపైనా మండిపడ్డారు. ఇందులో భాగంగా... ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి 8 నెలలు కాగా.. ఇప్పటికే సుమారు రూ.1.20 లక్షలు అప్పు చేశారని.. అంటే నెలకు 15వేల కోట్లు, రోజుకి 500 కోట్ల చొప్పున అప్పు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే

మిగతా 2

భారతీయ జనతాపార్టీలో

# అంబేద్కర్‌కు తగిన గుర్తింపు

**రాజమహేంద్రవరం పార్లమెంటరీ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి**
**సంవిధాన్ గౌరవ్ దివాస్‌లో దళితులతో సహపంక్తి భోజనాలు**

**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుభారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తగిన గుర్తింపుని ఇచ్చారని రాజమహేంద్రవరం పార్లమెంటరీ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శనివారం కోటికేశ్వరంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితులకు సముచిత స్థానంకల్పించి, వారితో మమేకమవడానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన"సంవిధాన్ గౌరవ దివాస్" కార్యక్రమాన్ని భాజపా రాష్ట్రనాయకులు ఏపీఆర్ చౌదరి, భాజపా మండలఅధ్యక్షులు అడపా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం కోటికేశవరం దళితుల స్వగృహంలో దళితులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ సముచిత గుర్తింపుని ఇచ్చారని, దీనిలో భాగంగా "పంచవటి" పేరుతో అంబేద్కర్ విద్యనభ్యసించిన లండన్ ప్యారస్, అంబేద్కర్ స్వగ్రహం వంటి ఐదు స్థలాలకు ప్రాచుర్యం కల్పించారన్నారు. దేశంలో సింగల్ విండోగా అవతరించిన అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని, ఆర్టికల్ 370 రద్దుచేసి జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక హోదా కల్పించారన్నారు. బీసీ కార్పొరేషన్కు చట్టబద్ధత కల్పించి, మహిళలకు "నారీశక్తి" పేరుతో 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత భారతీయ జనతాపార్టీకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు ఎన్నికల్లో రెండుసార్లు ప్రత్యర్థిని నిలబెట్టి ఓడించిందని, అంబేద్కర్ పై విజయం సాధించిన వ్యక్తికి పద్మభూషణ్ అవార్డు ఇచ్చి సత్కరించి, అంబేద్కర్ ను అవమాన పరిచిందన్నారు. భారతీయ జనతాపార్టీ అంబేద్కర్ కు భారతరత్న బిరుదు ఇచ్చి, సగౌరవంగా సత్కరించి, నేడు ఆయన కలలను నెరవేరుస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్రంలో ఎన్డీఏ ఆధ్వర్యంలో డబల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తనకాల నాగేశ్వరరావు, గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు,భాజపా జిల్లా అధ్యక్షులు పక్కి నాగేంద్ర, భాజపా జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు మద్దిపాటి రజిని,పచారి నరసింహమూర్తి,సర్పంచ్ మూడే సింధు కామేష్, ఉప సర్పంచ్ కొమ్మనపల్లి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించే

# ఓటు హక్కు వజ్రాయుధం

**రాయవరం తాసిల్దార్ ఐ.పి. శెట్టి**




**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాయవరంలో ఓటర్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలి తాసిల్దార్ ఐ పి శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రమైన రాయవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం తాసిల్దార్ ఐపీ శెట్టి ఆధ్వర్యంలో 15 జాతీయ ఓటర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరు పొందిన దేశం అని,అయితే భారత దేశంలో ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. దేశంలో వున్న పౌరులుకు ఓటు అనేది ప్రత్యేక స్థానం ఉంటుందని.ప్రజలు యొక్క ఓటు హక్కుతో నమ్మకం, ప్రజా పరిపాలనలో ప్రజలు తరుపున పాలించే వ్యక్తి అని నచ్చితే వారిని అందలం ఎక్కించగలరు. అలానే నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగల సత్తా మన భారత దేశంలో ప్రజలకు వున్న ఓటు అనే ఆయుధం ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ విలువైన ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుదంలా పనిచేస్తుందన్నారు. భారత దేశంలో పుట్టిన వారు అందరికి 18 ఏళ్లు నిండి వెంటనే ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాసించగలిగే హక్కును మన రాజ్యాంగం ద్వారా కల్పించిందని. ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకు గాను ఏటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ, ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోందని వివరించారు. అయితే భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజైన 1950 జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రతి యేటా జరుపుకోవాలని,2011 నుంచి ఏటా ఒక్కో నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలియజేసారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్స్ డే కి కలెక్టర్ చేతుల మీదుగా

# ఆదిత్య, విద్యార్థులకు బహుమతుల పంట!



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భారతదేశంలో ఎన్నికలు అనే అంశం పై ఆదిత్య డిగ్రీ కళాశాల లో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో మొత్తం 88 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.వక్తృత్వ పోటీలో గుత్తుల తృతీయ సంవత్సరం డేటా సైన్స్ విద్యార్థిని గుత్తుల శిరీష, ద్వితీయ సంవత్సరం బి సి.ఎ విద్యార్థిని ఎర్ర లలిత లావణ్య, ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ విద్యార్థి జి .శశాంక్, వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు గెలుచుకోగా, వ్యాసరచన పోటీలో ఎయిర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కొట్టాల ప్రవీణ్ కుమార్, తృతీయ సంవత్సరం బీ.సీ. ఎ.ఎ. విద్యార్థి దుర్గా ప్రశాంత్, ద్వితీయ సంవత్సరం. బి. సి .ఏ.విద్యార్థి వంశీకృష్ణ వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు గెలుచుకుని రాజమహేంద్రవరం కలెక్టర్ పి .ప్రశాంతి , కమిషనర్ ఎం అభిషిక్తు కిషోర్‌ల చేతుల మీదుగా విజేతలు ధ్రువ పత్రం ,జ్ఞాపిక బహుమతులుగా అందుకున్నారు. సృజనాత్మక నైపుణ్యాలలో ముందు ఉంటున్నందుకు,రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి,ఆదిత్య ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్ ,వైస్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ లు విజేతలను ఆరుగురిని అభినందించారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా నిలచిన డా. సోనూ ప్రసాద్,డా.బి హెచ్.వి. రమాదేవి ,మేనేజ్ మెంట్ లెక్చరర్ శ్రీనివాస్, ఇంగ్లీష్ లెక్చరర్ రవికాంత్ లను,విద్యార్థినీ , విద్యార్థుల కు తర్ఫీదు ను ఇచ్చి ప్రోత్సహించి నందుకు ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డాక్టర్ సుగుణా రెడ్డిలు అభినందించారు.



ఓటుకు మించిన

# ఆయుధం లేదు

**కొత్తపేటలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు, ఆర్డీఓ శ్రీకర్**

**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** ఓటుకు మించిన ఆయుధం మరొకటి లేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట లోని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు,ఆర్డీఓ శ్రీకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ మన భవిష్యత్తును నిర్ణయించే ఓటు మన చేతిలోని ఆయుధమని దాన్ని అందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు. అనంతరం అధిక సార్లు ఓటు హక్కు వినియోగించు కొన్న సీనియర్ సిటిజన్ లకు మరియు కష్ట పరిస్థితులలో సైతం ఓటును వినియోగించుకున్న దివ్యాంగులకు ఎమ్మెల్యే సత్యానందరావు, ఆర్డీఓ శ్రీకర్ దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

# అగ్గిపుల్లలతో కళాకాండం





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డ్రాయింగ్ టీచర్ ఐ సౌదాగర్ అగ్గిపుల్లలతో తయారుచేసిన కళాఖండం చూపరులను ఆకట్టుకుంటుంది స్వపరిపాలనకు నాంది పలుకుతూ భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన దినంగా జనవరి 26 న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని రాజ్యా ంగం అమల్లోనికి రాకముందు ఎన్నో వివక్షలు, వ్యతిరేకతల మధ్య భారతావనిలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అందుకే ఆరోజులను ముల్ల బాటలుగా అభివర్ణించారని తదుపరి రాజ్యాంగం అమలు లోనికి వచ్చాక సామాన్యునికి సైతం సామాజిక, న్యాయ, పౌర హక్కులు చేకూరాయని దాని కొరకే వాటిని పూలబాటుగా వర్ణించానని తెలిపారు.

నిబంధనలు ఊళంగిస్తే

# కఠిన చర్యలు తప్పవు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన గ్రామంలో శనివారం శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిరోధం, రేష్ డ్రైవింగ్, సెక్సువల్ హెరాస్మెంట్, వంటి విషయాలపై కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైనా నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన శిక్షల అమలు చేస్తామని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విప్పర్తి శాంతి సునీత, సోషల్ ఆడిట్ అధికారి బాబురావు, కోటయ్య, సోషల్ ఉపాధ్యాయుని గరగా సీతా దేవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం విలువ తెలుసుకో..

# పోతే మళ్లీ రాదు...!

**భద్రాచలం ఎంవిఐ సంగం వెంకటపుల్లయ్య**
**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2025**




**ఎటపాక / భద్రాచలం, విశ్వంవాయిస్ న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రాచలం ఆర్టీఏ యూనిట్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు శనివారం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హాజరై లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తుదారులకు, వివిధ రకాల వాహనాల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఎంవిఐ వెంకటపుల్లయ్య మాట్లాడుతూ అజాగ్రత్త, నిర్లక్ష్యం, అతివేగం వంటి కారణాలతో వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒకరి నిర్లక్ష్యంతోనే చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ "ప్రాణం విలువ తెలుసుకో – పోతే మళ్లీ రాదు" అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా నియమాలు పాటిస్తూ, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, భద్రంగా ప్రయాణం చేయాలని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. ద్విచక్ర వాహనం మీద ప్రయాణం చేయువారు హెల్మెట్, కార్లు ప్రయాణం చేయువారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, వాహనదారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం పథకం తనిఖీ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన రాయవరంలో శనివారం శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సామాజిక తనిఖీ చేశారు. .ఈ తనిఖీలో డి.బాబురావు, పి.కోటయ్య లు కలిసి పాఠశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకము, సర్వ శిక్ష అభియాన్ ద్వారా స్కూళ్లకు సమకూరిన వనరుల పనితీరును తనిఖీ అరా తీసి అమలు చేసే విధానాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ఆ సభలో తనిఖీ లో గుర్తించిన అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, గ్రామ సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవి శెట్టి కోటేశ్వరరావు,రాయవరం ఎస్సై డి సురేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శాంతి సునీత రాయవరం వన్ అండ్ టు, లొల్ల, వి సావారమునకు చెందిన మహిళా పోలీసులు,ఏఎన్ఎం బుజ్జి, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇద్దరికీ హెల్మెట్ ఉండాల్సిందే

**రోడ్డుపైనే చలాన్లు వసూలు- బండి సీజ్ • ఏపీ పోలీసులకు హైకోర్టు ఆదేశం?**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసి జూన్ నుంచి సెప్టెంబరు వరకు 667 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ విషయంపై హైకోర్టు సీరియస్ అయింది. మోటార్ వాహనాల చట్టం అమలు చేయడంలో వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించింది. సిసి కెమెరాలు చూసి చర్యలు తీసుకునే విధానం తగ్గించి నేరుగా రోడ్లపైనే పోలీసులు నిలబడి చలాన్లు వసూలు చేయాలని సూచించింది. హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలను పోలీసులు ఎందుకు లైట్ తీసుకుంటున్నారని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సంగ్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. పోలీసులు నేరుగా రోడ్లపై ఉంటే నేరాల సంఖ్య కూడా తగ్గుతుందని అభిప్రాయపడింది. అక్కడే హెల్మెట్ ఉందా లేదా చూసి రికార్డుల తనిఖీ అన్ని జరిగిపోతాయన్నారు. రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారని ఇది ఎంత మాత్రం క్షేమం కాదని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వాహనాలు నడిపే వ్యక్తి కాకుండా వెనుకున కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని కోర్టు ఆదేశించింది. అలాంటి చేయని వారిపై మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది.కొందరు సంవత్సరాలుగా చలాన్లు కట్టలేదని వారిపై సెక్షన్ 167, సెక్షన్ 206 ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వారి వాహనాలను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించింది. ఒక్క హెల్మెట్ విషయమే కాకుండా ఆటోల్లో కూడా పరిమితికి మించి జనాలను ఎక్కిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడింది కోర్టు. ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. ప్రచార మాధ్యమాల్లో యాడ్లు, సైన్‌బోర్డుల ద్వారా విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పింది.

# విమానాశ్రయ ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మంత్రి దుర్గేష్

**ప్రమాద సంఘటన రామ్మోహన్ నాయుడు దృష్టికి-దగ్గుబాటి ▸▸ బాధ్యులపై కఠినచర్యలు కలెక్టర్ ప్రశాంతి**

**కోరుకొండ విశ్వంవాయిస్ న్యూస్ :** మధురపూడి (రాజమహేంద్రవరం)విమానాశ్రయంలో నూతనంగా నిర్మిస్తున్న విమానాశ్రయ టెర్మినల్ విస్తరణ పనుల్లో చోటు చేసుకున్న ప్రమాద ఘటనపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖమాత్యులు కందుల దుర్గేష్ ప్రమాద స్థలాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మంత్రివర్యులు కందుల దుర్గేష్ ప్రమాద స్థలిని సందర్శించారు. ఈ ఘటనకు దారి తీసిన పరిస్థితులపై అధికారులతో సమీక్షించి,వివరాలపై ఆరా తీశారు. మొదటి అంతస్తు పైకప్పు ఏర్పాటుచేస్తుండగా పైన ఉన్న గిర్డర్ల బోల్ట్ ను క్రేన్ సహాయంతో బిగించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. అదృష్టవశాత్తు ఘటనాస్థలంలో ఎవరూ లేకపోవడంతో



పెను ప్రమాదమే తప్పిందన్నారు. అదేవిధంగా రాజమహేంద్రవరం పార్లమెంటరీ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రమాద స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాలశాఖ మాత్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లి,ఈ ఘటనకు సంబంధించి కమిటీతో దర్యాప్తు చేయించి, ఒకటి రెండు రోజుల్లో నివేదికను తెప్పించుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా ప్రతిష్ట చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా కలెక్టర్ ప్రశాంతి విమానాశ్రయంలో ప్రమాద స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖమాత్యులు కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం పార్లమెంటరీ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, కలెక్టర్ పి ప్రశాంతి, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, విమానాశ్రయ, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పురోహితుల క్రికెట్ టోర్నమెంట్‌కి
# విచ్చేసిన కూటమి నాయకులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం (25-01-2025) అమలాపురం పట్టణం లో జరుగుతున్న రాష్ట్ర పురోహితుల క్రికెట్ టోర్నమెంట్ లో శనివారం జరిగిన విన్నర్ మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేసిన, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు, అనంతరం వారికి టోర్నమెంట్ నిర్వాహకులు చిరు సత్కారం చేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా వసతి గృహాన్ని ప్రారంభించిన
# ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేటలోని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన మహిళా వసతి గృహాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ నుండి 60 లక్షల నిధులతో రూపాయలతో నిర్మించి ప్రారంభించిన ఈ వసతి గృహాభవనాన్ని పూర్తి స్థాయి వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






ఆదివారం 26/జనవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## రావులపాలెం జొన్నాడ బ్రిడ్జి మధ్యలో
# గుర్తు తెలియని మృతదేహం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం జొన్నాడ బ్రిడ్జి. మధ్యలో. గుర్తు తెలియని. మగ శవము సుమారు 35 నుండీ 40 సంవత్సరాలు. వయస్సు కలిగిన 5 అడుగుల 5 అంగుళాలు. పొడవు కలిగి ఒంటి పై. ఎరుపు రంగు షర్టు నలుపు రంగు ప్యాంట్ ధరించి యున్నాడు. ఈ వ్యక్తి సమాచారం తెలిసినవారు రావులపాలెం పోలీసు ఇన్స్పెక్టర్ 9440796567 వారికి సమాచారం తెలుపగలరు.

## ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అనంతరం కొత్తపేట మండలం వాడపాలెంలో స్థానిక ఎమ్మెల్యే గృహానికి విచ్చేసిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘన స్వాగతం పలికారు. ఎంపీ అప్పలనాయుడును దుశ్శాలువాలతో సత్యానందరావు సత్కరించారు.

# ఓటు హక్కు అనేది మనకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు

## ఘనంగా ఓటర్ దినోత్సవం




**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఓటు హక్కు అనేది మనకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు అని,ప్రజా సామ్యాన్ని పరిరక్షించాలన్న, రాజ్యాంగ విలువలు కాపాడాలన్న, ఒక శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని మండపేట తహసిల్దార్ తేజేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మండపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపేట పట్టణంలోని రధం ఆలయం సెంటర్ లో విజ్ఞాన్ ఆదిత్య కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు అధికారులు మానవహారం నిర్వహించారు. ఓటరు నమోదు అధికారి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అక్కడ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుకి ఉన్న విలువ వివరిస్తూ నినాదాలు చేశారు. మండపేట తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగిన సభలో తహసిల్దార్ మాట్లాడుతూ సరైన నాయకుడిని ఎన్నుకోని తమ భవిష్యత్తును తీర్చేదిద్దుకోవడానికి శక్తివంతమైన హక్కు ఓటు హక్కు అని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు పొంది తప్పనిసరిగా వినియోగించు కోవాలని కోరారు. మండపేట అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కుమారి ఎం. బాల సరస్వతి మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. మండపేట మండల స్పెషల్ ఆఫీసర్ అసిస్టెంట్ డైరెక్టర్, డా. ఓ. రామకృష్ణ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర, గ్రామాల అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటును ఆయుధంగా వాడుకోవాలన్నారు.ప్రతీ ఎన్నికలలో తమ ఓటు హక్కు జన్మ హక్కు అన్నారు. ఓటు కలిగిన ప్రతీ ఒక్కరూ ప్రతీ ఎన్నికలలో సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు.ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి.ఎ.మెహర్ బాబా మాట్లాడుతూ 2024 లో నిర్వహించిన సాధారణ ఎన్నికలలో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరిగాయన్నారు. అందుకు సహకరించిన అందరు అధికారులకు అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 223 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు. 1,07,175 మంది పురుషులు,1,13,237 మంది స్త్రీలు 6 గురు ఇతరులు మొత్తం 2,20,418 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఎక్కువ వయస్సు ఉండి, ఎన్నికలలో ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న ముగ్గురు సీనియర్ సిటిజన్ ఓటర్లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కొత్తగా ఓటు నమోదు చేయించు కున్న 18-19 వయస్సు ఉన్న యువతీ యువకులకు ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేశారు. వ్యాస రచన, ముగ్గులు పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రలు మొదటి, రెండవ మూడవ బహుమతులు అందజేశారు. 2024 సాధారణ ఎన్నికల సమయంలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు బూత్ లెవెల్ అధికారులను, సూపర్ వైజర్ లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేశారు. మునిసిపాలిటీ మేనేజర్ కె. హరి మోహన్, టౌన్ ఎస్ ఐ హరి కోటి శాస్త్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల, ఆదిత్య జూనియర్ కళాశాలల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం నియోజకవర్గం
# అభివృద్ధి చేసి చూపిస్తాం

**తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైన్లు పనులు ప్రారంభించిన వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డుల్లో 15 వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి సత్యం మరియు ఎన్డీఏ కూట మి నాయకులు, మున్సిపల్ అధికారులు కలిసి శనివారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. రామచంద్రపురం పట్టణం లోని 9వ వార్డు జల్లివారి పేటలో రూ.14.14 లక్షలతో త్రాగు నీరు కోసం మంజూరైన 160 ఎంఎండయా పైప్ లైన్ అభివృద్ధి కార్యక్రమాలను తొలుత శంకుస్థాపన చేసి ప్రారంభించారు. దీంతో ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించన సందర్భంగా వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం 4వ వార్డ్ లో రూ.13.57 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. అనంతరం 3 వ వార్డులో రూ.6.20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే స్థానిక 27వ వార్డ్ గుల్లవారి పేటలో సీసీ డ్రైన్ నిర్మాణం కోసం రూ.10.60 లక్షలతో మంజూరైన పనులను ప్రారంభించారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు సూర్యనగర్‌లో కైలాస భూమికి రోడ్డు వేస్తామని ఈ సందర్భంగా సత్యం, అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ నాయుడు,డిఈ జి శ్రీకాంత్,ఆయా వార్డుల కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన
# వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక కృషి

- కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు
- రోగులకు వినియోగించేందుకు దాతల నుంచి అయిదు లక్షల విరాళాల సేకరించి ఇస్తా



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం తరుపున చేయాల్సిన కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శనివారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉండగా ఆసుపత్రిని ఏ విధంగా అభివృద్ధి చేశానో మరలా అదే విధంగా ఆసుపత్రిని అభివృద్ధి చేసి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 70 పడకల ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా మారడం బాధాకరం అని మరలా ఈ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. అలాగే నూతనంగా ఏర్పాటు అయిన ఈ కమిటీ ఆసుపత్రి అభివృద్ధికి, మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగుల అవసరార్థం అవసరమైన వసతులు కల్పించేందుకు దాతల నుండి అయిదు లక్షల రూపాయల విరాళాలు సేకరించి ఇస్తానని



ఎమ్మెల్యే ప్రకటించారు. వాటిని తగు అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయాలని అలాగే ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తగు సహాయం చేస్తామంటే తమను సంప్రదించాలని కోరారు. అలాగే నేటి సమావేశ తీర్మానంలో పొందు పరిచిన అంశాలను. ఆమోదిస్తున్నామని సత్యా నందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శనివారం తైలాభిషేకములు అన్న ప్రసాదాల ద్వారా ఆదాయం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ. 1,49,140/-లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.25,131/-లు మొత్తం వెరసి రూ.1,74,271/- ఆదాయం వచ్చింది అని నల్లం సూర్య చక్రధర రావు,ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## కోనసీమ తిరుపతి వాడపల్లి శనివారం
## శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 12284 విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 5318 వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 561 సుప్రభాతం దర్శనం టికెట్లు 50 తులాభారం టిక్కెట్లు 7 కళ్యాణ కట్ట టిక్కెట్లు 455 లడ్డు ప్రసాదం విక్రయిం 35689 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 3,02,096/-లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,05,548/-లు గోశాల విరాళం ద్వారా 7,652/- లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 3,345/-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 6,14,200/-లు శ్రీ స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 10,63,600/- లు శ్రీ స్వామి వారి వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 6,26,076/- లు శ్రీ స్వామి వారికి తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 350/- శ్రీ స్వామి వారి కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 18,200/-శ్రీ స్వామి వారి సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 20,000/- శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 5,35,335/-ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,42,016/-మొత్తం రుసుము రూ: 34,38,418/- వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.



## శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ గ్రూపు ద్వారా
# మరొకరికి ఆర్థిక సహాయం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం సాకుర్రు గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన గుత్తుల ఆనంద్ బాబు గుండె చికిత్స నిమిత్తం ఆకుటుంబానికి భరోసా అందించారు. గ్రూప్ ద్వారా వసూలు చేసిన 75,000/-, అలాగే హైదరాబాద్ వాస్తవులు గుత్తుల మీరాకుమార్ జి ఎమ్ కె చారిటబుల్ ట్రస్ట్ నుండి 10,000/-.మొత్తం 85,000/- ఆర్థిక సహాయం అందచేశారు. ఈ ఆర్థిక సహాయం అందించడం లో సహకారం అందించిన ప్రతీ ఒక్క శెట్టిబలిజ సంఘీయునికి పేరు, పేరునా ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలియచేస్తూ, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు ఈ శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ద్వారా చేయాలని చెల్లుబోయిన శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గొవ్వాల రాజేష్ ,,దొమ్మేటి రాము, గొవ్వాల సత్య తిరుపతి రావు ,కముజు రమణ, దొమ్మేటి వెంకటేశ్వరావు, విత్తనాల శేఖర్, రాయుడు షణ్ముఖ్, మట్టపర్తి జలంధర్, సాకుర్రు గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవి, నడిపూడి సర్పంచ్ చెల్లుబోయిన నాని, సాకుర్రు మాజీ సర్పంచ్ చోల్లంగి సాయిబాబా, దొమ్మేటి మోహన్ బొక్కా మూర్తి, కందిబోయిన అర్జునరావు, యనమదల శివప్రసాద్, బొంతు రాము, గుత్తుల శ్రీను, దంగేటి చిన్నబ్బులు, పలివెల రాంబాబు, కాంబ్రేగుల దుర్గ, కేతా భానుతేజ, గుత్తుల డియర్ శ్రీనివాస్, దంగేటి రుద్ర ప్రసాద్, దొంగ చిన్న, విత్తనాల మూర్తి, సంసాని శంభూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా భాజపా నూతన అధ్యక్షులుగా అడబాల సత్యనారాయణను
# సత్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కార్యాలయం వద్ద డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా భాజపా నూతన అధ్యక్షులుగా నియమితులైన అడబాల సత్య నారాయణను ఎమ్మెల్యే సత్యానందరావు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, నల్లా పవన్, తమనంపూడి రామకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## తాళ్ళరేవు పంచాయతీలో గ్రామసభ

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్ళరేవు మండలం తాళ్లరేవు గ్రామ పంచాయతీ కార్యాలయ వద్ద సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. సభలో పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఉన్న సమస్యలపై చర్చించి,తదుపరి కార్యాచరణ వార్డు సభ్యులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రెడ్డి బాబు, వాసంశెట్టి శ్రీనివాస్, మోహన్ మరియు వార్డు నెంబర్లు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## సత్యదేవుని దర్శించుకున్న రైల్వే డిఆర్ఎమ్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామిని విజయవాడ రైల్వే డివిజనల్ డి.ఆర్. ఎమ్. నరేందర్ ఆనంద్‌రావు పటేల్ కుటుంబం సమేతంగా శనివారం ఉదయం దర్శించు కున్నారు. వీరికి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, మిగతా అధికారులు మేళ, తాళాల వాయిద్య సంగీతాలతో ఎదురేగి వెళ్ళి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సత్యదేవుని దర్శన భాగ్యం కల్పించారు. వేద పండితులు వేద ఆశీర్వాదం ఇచ్చి స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని పిఆర్ఓ దామెర్ల కృష్ణ బహూకరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.యు.సి.సి. కమిటీ సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు, దేవస్థానం అధికారులు కే.కొండలరావు, గణపతి, వెంకటేశ్వరరావు, తలుపులయ్య, రమణ, రైల్వే సిబ్బంది రామారావు, రమేష్, ప్రవీణ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వజ్రాయుధం

### ఘనంగా ఓటరు దినోత్సవం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** ఓటు హక్కు వజ్రాయుధం అని సర్పంచ్ సత్యదేవి బాబ్జి పేర్కొన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలపరిధి రావుల పాడు యూపీ స్కూల్ ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు సునీత అధ్యక్షతన సర్పంచ్ సత్యదేవి బాబ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యదేవి బాబ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడుకి కల్పించిన హక్కు ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించు కోవాలన్నారు. ఓటు వల్లే ప్రజా ప్రభుత్వాలు ఏర్పాటు అవుతాయి సూచించారు. అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటరులను పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవి శేఖర్, మాజీ సర్పంచ్ నెక్కంటి వెంకన్న, ఎంపీటీసీ సభ్యులు ఆశా కిషోర్, గ్రామ పెద్దలు నాగార్జున గారు,మురళి కృష్ణ, రామకృష్ణ,సెక్రటరీ పట్టాభి, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వేసిన రంగవల్లులు చూపరులను ఎంతోగానో ఆకట్టుకున్నాయి.

# కలెక్టరేట్ వద్ద ప్లేట్లు గరిటలతో శబ్దం చేస్తూ థాలీ బచావో



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టర్ ఆఫీసు ఎదురుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో పీసీసీ పిలుపుమేరకు థాలి బచావో ప్లేట్లు గరిటెలతో మోగిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మరియు ఇచ్చిన హామీలలో ఒక పెన్షన్ తప్ప ఏ ఒక్క హామీ అమలు పరచలేదని స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థి 15000, ప్రతి మహిళకు నెలకు 1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సహాయం, 20 లక్షల ఉద్యోగాలు, నెలకు 3000 నిరుద్యోగ భృతి, ఇలా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న పెన్షన్ హామీ తప్ప మిగతావి ఏమి ప్రజలకు చేయలేదని అన్నారు. త్వరలో ప్రతి నియోజకవర్గంలో థాలి బచావో కార్యక్రమాలు చేస్తామని ప్రజలకి కూటమి బూటకపు హామీలు నెరవేర్చలేదని నిరసన కార్యక్రమం ద్వారా తెలియ పరుస్తామని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ తోట పరామర్శలు...



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ద్వారపూడి గ్రామంలో సతీ వియోగంతో బాధపడుతున్న మర్రెడ్డి కృష్ణను,ఇటీవలే మరణించిన సంగిశెట్టి శేఖర్ కుటుంబ సభ్యులను మరియు కేశవరం గ్రామంలో సీనియర్ నాయకులు రాయపాటి సుబ్బారావు మరణించడంతో వారి కుమారుడు పంచాయతీ మెంబర్ రాయపాటి సత్యనారాయణను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మెండు బాపిరాజు, మాజీ సర్పంచ్ దూలం ఆనందరావు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, మాజీ జిల్లా పరిషత్ మెంబర్ పోతుల రాంబాబు, కొప్పిరెడ్డి ప్రసాద్, సలాది శివ, జేసియస్ ఇంచార్జ్ యరమాటి వెంకన్నబాబు, బందెల సాయిరాం, గంధం సూరిబాబు, ఉండమట్ల శ్రీను, చిక్కాల శ్రీనివాసరావు, పోతుల దుర్గప్రసాద్, పాంద్రంకి మహేశ్, గౌరినాయ్డుడు తదితరులు పాల్గొన్నారు.

# పార్కులపై ప్రత్యేక దృష్టి

### - సమయపాలన పాటించకపోతే చర్యలు
### - చైర్‌పర్సన్ రాణి



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలో పార్కుల నిర్వహణ పై శ్రద్ధ అవసరమని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. శనివారం పట్టణంలో ఉన్న అన్ని పార్కుల సిబ్బంది తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్కుల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నట్లు తనకు ఫిర్యాదులు అందయన్నారు.సిబ్బంది పని తీరు పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇక నుండి తాను పార్కుల నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.పార్కు సిబ్బంది పనివేళల్లో ఖచ్చితంగా ఉండాల్సిందేనని ఆదేశించారు. తాను ఏదో ఒక సమయంలో పార్కులను తనిఖీ చేస్తానన్నారు. ఆ సమయంలో సిబ్బంది పని తీరు బాగాలేకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పిల్లి గణేశ్వరరావు,కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్, డిప్యూటీ ఎక్సిక్యూటివ్ ఇంజినీర్ కె.శ్రీనివాసు, అసిస్టెంట్ ఇంజినీర్ బి.ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## తాళ్ళరేవులో డిఎస్ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్


### టేకుమూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ..



**తాళ్లరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** టేకుమూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో డి ఎస్ ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఫిబ్రవరి నెల 8, 9, 10 ,11 తేదీలలో ముమ్మిడివరం నియోజ కవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెగా క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్‌ని మురమళ్ళ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవి, రెడ్డి సుబ్రహ్మణ్యం, చెల్లె వివేకానంద, చెల్లె అశోక్, గుత్తుల సాయి, పేరా బత్తుల రాజశేఖర్, టేకుమూడి లక్ష్మణరావు, ముత్యాల జయలక్ష్మి, మందాల గంగ సూర్య నారాయణ, జక్కల ప్రసాద్, పిల్లి సత్తిబాబు, గంజా సూరి బాబు, టేకుమూడి సత్యనారాయణ, కట్ట త్రిమూర్తులు, మోర్త భైరవ మూర్తి, వాడ్రేవు వీరబాబు, మోపురి వెంకటేశ్వరరావు, సూరంపూడి కుమార్ మరియు నియోజకవర్గ కూటమి నాయకులు తాళ్ళరేవు మండల నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేట తహసిల్దార్ వై.రాంబాబుకు ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా అవార్డు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట తహసిల్దార్ వై.రాంబాబుకు ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా అవార్డు లభించింది. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయనంద్ ఈ అవార్డును అందజేశారు.




# ఓటు హక్కు పౌరుల జన్మ హక్కు - తాహసిల్దార్ తాతారావు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఓటు హక్కు పౌరుల జన్మ హక్కు అని, 18 ఏళ్ల వయసు నిండిన ప్రతీ పీరుడూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని శంఖవరం మండల చేసి తాహసిల్దార్ అల్లాడి తాతారావు పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కత్తిపూడి శ్రీ సీతారామ జూనియర్ కళాశాల, శంఖవరం మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల (మెయిన్), అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ దేవస్థానం ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు ముగ్గులు, ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు ఎన్నికల సంఘం ఇచ్చిన యోగ్యతా పత్రాలను, బహుమతులను బహుకరించారు. ఎక్కడికక్కడ ఎన్నికల ప్రతిజ్ఞను చేయించారు. ఈ గ్రామాల్లోని 60 ఏళ్ల వయసు పైబడిన కొంత మంది పురుష, మహిళా ఓటర్లను ఘనంగా సన్మానించారు. వీరికి ఫలాలను బహుకరించారు. కత్తిపూడి కళాశాల నుంచి విద్యార్థులు స్థానికంగా పైరధాన రోడ్లు, కూడళ్ళలో భారీ జన ప్రదర్శన నిర్వహించారు. ప్ల కార్డులను పైరదర్శిసైతూ ఓటర్లను చైతన్య పరిచే నినాదాలు చేస్తూ కొత్త ఓటర్లు నమోదు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులను ఉద్దేశించి తాహసిల్దార్ తాతారావు ప్రసంగించారు. మీలో 18 ఏళ్ళు నిండి, ఓటరు నమోదుకు అర్హత కలిగి నమోదు చేసుకోని వారందరూ విధిగా నమోదు చేసుకోవాలని పిలుపును ఇచ్చారు. మీ ప్రాంతంలోనూ, ఇరుగు పొరుగు కుటుంబాల్లోనూ ఓటును నమోదు చేసుకోని వారిని నమోదుకు ప్రోత్సాహించాలని తాహసిల్దార్ పిలుపును ఇచ్చారు. మార్చిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగ నున్నందున అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల నమోదుకు మండల తాహసిల్దార్లు, సచివాలయాల వీఆర్వోల నుంచి పూర్తి వివరాలను నేరుగా తెలుసు కోవాలని, ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలోని గ్రాడ్యుయేట్లు అందరూ నూరు శాతం తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని తాహసిల్దార్ అల్లాడి పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి నాగం సూర్య, కత్తిపూడి వీఆర్వో పాండవులు, పంచాయతీ కార్యదర్శులు యాళ్ళ భోళాశంకరుడు, వాడ్రేవు చక్రవర్తి, కూసిరెడ్డి అప్పలరాజు, ప్రధాన ఉపాధ్యాయుడు కుర్రే వేంకటేశ్వర్రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఆపద్బాంధవుడు తలపంటి బుజ్జి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన పల్లేటి పైడితల్లమ్మ మనవడు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడి జీవనాధారం కష్టం అయ్యింది. ఈ విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు, మండల జనసేన పార్టీ ఉపాఅధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) వెంటనే స్పందించారు. ఆ కుటుంబాన్ని ఇతోధికంగా ఆదుకోవాలని సంకల్పించారు. వెంటనే శనివారం ఆ కుటుంబం ఇంటికి వెళ్ళి పరామర్శించారు. వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి రూ. 1200 విలువ చేసే 25 కేజీల మేలిమి బియ్యం, తగు మొత్తంలో నగదును ఆర్థిక సహాయంగా అందించారు. ముందు ముందు కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆ బీద కుటుంబంలో ధైర్యాన్ని నింపారు. ఈ విధంగా గత నాలుగేళ్లుగా సుమారు లక్షలాది రూపాయలను ప్రజాహిత సేవా కార్యక్రమాలకు ఇతోధికంగా వెచ్చిస్తూ వస్తున్న బుజ్జిని గ్రామస్తులు పార్టీలకు అతీతంగా అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## తాళ్లరేవులో ఉచిత పశువైద్య శిబిరం

### పశువులకు దానా అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్ళరేవు పశు వైద్యశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక రైతులు పాడి పశువులను తీసుకువచ్చి పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. వెటర్నరీ డాక్టర్లు పశు వులకు పరీక్షలు చేసి కావలసిన మందులు పాడి పశువులకు అందజేశారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాల్లో భాగంగా పశు పోషక పాడి రైతులకు వారి పశువులకు వైద్య పరీక్షలు, పాల దిగుబడిని పెంచుటకు మినరల్ మిక్చర్ మరియు మందులు తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ద్వారా పంపిణీ చేశారు. తాళ్ళరేవు లయన్స్ క్లబ్ వారు పశు వులకు తవుడు మరియు హాస్పటల్ కి వచ్చే పాడిరైతులు కూర్చోవడానికి రెండు సిమెంట్ బెంచెస్ అందించారు.అని ఈ కార్యక్రమంలో ఎ డి డాక్టర్ బ్రహ్మ వేద, డాక్టర్ సుధా, శ్రీనివాసరెడ్డి, సతీష్, దత్తు, ఆదినారాయణ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వి.వీరబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

## వశిష్ట గోదావరి పెరుగులంక భూములు పేదలకు పంచాలి : సిపిఎం

**ఆచంట, విశ్వం వాయిస్ న్యూస్:** సిద్ధాంతం గోదావరి మధ్యలంక వెంబడి ఉన్న సుమారు 200 ఎకరాలు భూమిని పేదలకు పంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక భూములలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కే తా గోపాలన్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పెరుగు లంక భూములను పంచాలని సిపిఎం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న సందర్భం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి షేక్ పాదుషా, మండల కమిటీ సభ్యులు కప్పల రత్నరాజు, ఆవుల శ్రీనివాసరావు, గుమ్మడి భాను తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన అధ్యక్షుడు నాగేంద్రను సత్కరించిన గెల్లా కేశవ



**కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్:** నూతనంగా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడుగా నియమితులైన పిక్కి నాగేంద్రను కొవ్వూరు అయన స్వగృహంలో శాలువాతో సత్కరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్సి మోర్చా నాయకులు గెల్లా కేశవ,బిజెపి నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలిపారు.ఈ సంధర్భంగా గెల్లా కేశవ మాట్లాడుతూ సామాన్యమైన కార్యకర్తలకు అతి పెద్ద పీట వేయడంలో ముందుండే పార్టీ బిజెపి పార్టీయే అని పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన పిక్కి నాగేంద్రను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా గర్వకారణం అని ఈ సందర్భంగా అయన తెలిపారు.నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాల్లో భారత దేశం అభివృద్ధి పథంలో నెంబర్ వన్ దేశంగా ముందుకు దూసుకెళ్తుంది అని,యువత అంతా బిజెపి వైపే ఆశక్తితో ఉన్నారని భారతదేశం మొత్తంలో కార్యకర్తలు బలమున్న ఏకైక పార్టీ బి జె పి పార్టీయే అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ!




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 100 మంది జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేయడం జరిగింది. ఈ ర్యాలీ ఆదిత్య కళాశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా వి.ఎల్. పురం తిలక్ రోడ్డులో మీదుగా సాగింది. వాలంటీర్లు 1)ఓటును నమోదు చేసుకోండి! ఓటరుగా గర్వపడండి 2) ఓటు వేయడం మానవద్దు.మన రాజ్యాంగ హక్కును వృధా చేసుకోవద్దు.3) పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు కావాలి !.వంటి అనేక నినాదాలతో ఉత్సాహంగా వారి గళం మార్మోగింది. రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి. వి.ఎస్.నాగేశ్వరరావు,డాక్టర్ బి హెచ్ .వి.రమాదేవి, పోలుకొండ సాయి,కె. మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

### -తాసిల్దార్ సుస్వాగతం

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం అని తాసిల్దార్ సుస్వాగతం అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ సుస్వాగతం ఆధ్వర్యంలో మండల స్థాయి అధికా రులు ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుస్వాగతం మాట్లాడుతూ పాలకులను నిర్దేశించేది బాధ్యత ప్రజలదేనని, సరైన నాయకుడిని ఎన్నుకోవడంలో ఓటర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఓటర్లు తాయిలాలు అలవాటు పడి అసమర్థుని ఎన్ను కుంటే, అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేయించుకోవాలన్నారు.ఓటు వజ్రాయు ధమని, రాజ్యాంగ పరిరక్షణకు ఓటు ఎంతగానో దోహదపడుతుందన్నారు.1950 జనవరి 25 తేదీన భారత ఎన్నికలకమిషన్ ఏర్పడిననాటి నుండి మనం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకుం




టున్నామన్నారు. ప్రజలు తమ ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకొని, రాజ్యాంగ పరిరక్షణకు, దేశ అభివృద్ధికి భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం సీనియర్ సిటిజనులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖఅధికారి టి కుశ లోవదొర, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రెడ్డి, సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ గణేష్, ప్రధానోపాధ్యాయులు మణికుమార్, సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

### గవర్నర్"ఎట్ హెూమ్"కి ఆహ్వానం అందుకున్న

## ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్ పెనుగొండ దేవి వరలక్ష్మి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్ పెనుగొండ దేవి వరలక్ష్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అధ్వర్యంలో రాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన "ఎట్ హెూమ్" కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పెనుగొండ దేవి వరలక్ష్మి ధవలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పిడింగొయ్యి-3 లో ఎంఎల్‌హెచ్‌పిగా పనిచే స్తున్నారు. ఫ్రంట్ లైన్ హెల్త్ కు సంబంధించి ప్రజలకు ఉత్తమ మైన రీతిలో వైద్య సేవలు అందించి నందుకు గాను ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాయంత్రం 4.30 గంటలకు



విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఫ్రంట్‌లైన్ హెల్త్ కింద "ఎట్ హెూమ్" కార్యక్రమానికి ఆహ్వా నించడం జరిగిందన్నారు.

ఈ మేరకు ఏ. పి. గవర్నర్ జాయింట్ సెక్రటరీ, రాజ్ భవన్, విజయవాడ నుంచి తెలియ జేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. వెంకటేశ్వరరావు ఆప్రకటనలో తెలియజేశారు.

## మద్యం షాపులు కల్లుగీత సంఘాలకివ్వండి



- మద్యం షాపుల కేటాయింపు శాతం పెంచండి..
- సంఘాలకిస్తేనే కార్మికులకు న్యాయం..
- ప్రభుత్వానికి రాజమండ్రి కల్లుగీత సంఘం నేతల విన్నపం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మద్యం షాపుల కేటాయింపులో కూటమి ప్రభుత్వం నేతలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడాలని రాజమహేంద్రవరం కల్లుగీత కార్మిక సహకార సంఘాలు విజ్ఞప్తి చేశాయి. శనివారం స్థానిక కల్లుగీత సహకార సంఘం గ్రూప్ వన్, టు ప్రతినిధులు ప్రెస్ క్లబ్ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లు గీత సహకారసంఘం 1 అధ్యక్షులు మాట్టా శేషు, కార్యదర్శి మాట్టా శ్రీనివాస్ లు మాట్లాడారు. ఎన్నికలకు ముందు మద్యం షాపుల్లో కళ్ళుగీత సహకార సంఘాలకు 20% షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు అయితే అధికారులకు వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించి మద్యం షాపుల్లో కేటాయింపులు 10 శాతానికి కుదించారు అన్నారు అంతేకాకుండా మద్యం షాపులను సంఘాలకి కాకుండా కులాలకు కేటాయించారన్నారు. దీనివల్ల ఆయా కులాల్లో ఉన్న ధనికులు ముఖ్యమైన ముఖ్యమైన నేతలు మాత్రమే షాపులు చేజిక్కించుకుని లబ్ధి పొందుతున్నారన్నారు. మిగిలిన వాళ్ళకి అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం షాపులను సంఘాలకు కేటాయిస్తే గీత కార్మికులకు న్యాయం జరుగుతుందని వాళ్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇస్తున్న ప్రతి పది శాతం కేటాయింపును 20 శాతానికి పెంచాలని, అలాగే షాపుల్ని కులాలకు కాకుండా సంఘాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే రాజమండ్రి కళ్ళు గీత సహకార సంఘం గ్రూప్ 2 అధ్యక్షులు రేలంగి చంద్రమోహన్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం విధానం వల్ల గీత కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. కులాలకు వీటిని కేటాయించడం వల్ల.. అన్నదమ్ములుగా కలసి మెలసి సాగిన ఐదారు కులాల మధ్య చిచ్చుపెట్టినట్లు అయిందన్నారు. నమ్మకంతో 2024 ఎన్నికల్లో కూటమి గెలుపుకోసం మా కార్మిక కుటుంబాలు పనిచేసామని తెలిపారు. కానీ.. అధికారంలోకి వచ్చాక షాపుల కేటాయింపుల్లో అన్యాయం చేయడం దారుణం అన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇతర పెద్దలు మద్యం షాపుల్లో శాతం పెంచాలని సహకార సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోలమూరు సంఘం అధ్యక్షులు మేకా గణపతి, లాలాచెరువు సంఘం ప్రెసిడెంట్ టేకుమూడి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

### రాజమహేంద్రవరం నుంచి

# జాతీయస్థాయిలో క్రీడాకారులు రాణించాలి

- ***లెజెండ్స్ కప్ రాజమండ్రి 2025 సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్***
- ***ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్,ప్రముఖ మాజీ క్రికెటర్ ఎమ్మెస్ కే.ప్రసాద్***
- ***నిర్వాహకులు బాలాజీ, జై కిషన్‌లను అభినందించిన ప్రముఖులు***





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాజమహేంద్రవరంలో స్టేడియం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం ఎస్పీ పోలీస్ గ్రౌండ్స్ లోగ్లాడియేటర్ క్రికెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లెజెండ్స్ కప్ రాజమండ్రి 2025, సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ను మంత్రి కందుల దుర్గేష్, ప్రముఖ మాజీ క్రికెట్ క్రీడాకారుడు, మాజీ చీఫ్ సెలెక్టర్ ఎం ఎస్ కె ప్రసాద్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా లెజెండ్స్ కప్ ట్రోఫీని 40 సంవత్సరాల పైబడిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు బాలాజీ, జై కిషన్లను అభినందించారు. క్రీడలు దేహదారుద్యంతో పాటు మానసిక ఉల్లాసంగా ఇస్తాయని అన్నారు. క్రికెట్ క్రీడలో రాణిస్తున్న 10వ తరగతి విద్యార్థినిని అభిబించారు. క్రికెట్ క్రీడలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరం కళలతో పాటు క్రీడలకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు.

రాజమ హేంద్రవరం గడ్డపై నుంచి జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని గుర్తు చేసుకున్నారు. క్రీడాకారులు రాణించే విధంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక నాయకులు ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, లతో కలిసి టీమ్ గా రాజమహేంద్రవరంలో పెద్ద స్టేడియం ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ప్రముఖ మాజీ క్రికెటర్ ఎమ్మెస్ కే ప్రసాద్ మాట్లాడుతూ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులు బాలాజీ జై కిషన్లను అభినందించారు. సాధారణంగా టోర్నమెంట్ లు యువకులతోను, బాలలతో నిర్వహిస్తారని అయితే జై కిషన్, బాలాజీలు 40 సంవత్స రాలు పైబడిన క్రీడాకారులతో నిర్వహించడం అభినం దనీయమని అన్నారు. 80,90 దశకములో రాజమ హేంద్రవరానికి క్రీడల్లో చరిత్ర ఉందని, గతంలో క్రికెట్ టోర్నమెంట్ టీమ్ లలో ఈ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు 8 నుంచి 9 మంది క్రీడాకారులు ఉండేవారిని మిగిలిన 12 జిల్లాల నుంచి వచ్చిన వారు 3 మాత్రమే ఉండేవారని వివరించారు. క్రికెట్ క్రీడాలో అంత ప్రాధాన్యత ఉన్న రాజమహేంద్రవరం ప్రాంతంలో స్టేడియం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్రికెట్ క్రీడను ప్రోత్సహించడం వల్లే ప్రస్తుతం హైదరాబాదులో క్రీడాకారులు ఎక్కువమంది ఉన్నారని వివరించారు. క్రికెట్ క్రీడాకారుల ప్రోత్సహించేందుకు రాజమహేంద్రవరంలో స్థలం కేటాయించి స్టేడియం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా 58 సంవత్సరాలు వచ్చినప్పటికీ క్రికెట్ ఆడుతున్న అమిత్ సింగ్ ను, పదవ తరగతి చదువుతు క్రికెట్ క్రీడలో రాణిస్తున్న బాలికను అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ, క్రీడాకారుడు అక్కిన శ్రీనివాస్, యేరుకొండ కిషోర్, టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ, జై కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### ఏకలవ్య పాఠశాలల్లో ప్రవేశాలకు ఆగస్టు 31వరకు

## విద్యార్థుల ఏజ్ కటాఫ్ డేట్ పెంచాలి

### - ఆదివాసి జేఏసీ డిమాండ్



**దేవీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్:** ఆదివాసి గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠ శాలలో ప్రవేశాలకు ఆగస్టు 31 విద్యార్థుల ఏజ్ కటాఫ్ డేట్ పెంచాలని సం బంధిత శాఖ అధికారులకు ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్ర వరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈనెల 17వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం మరియు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు అప్లై చేసుకోవడానికి నోటిఫికేషన్ ప్రకటించారన్నారు.ఈ నోటిఫికేషన్ ప్రకారం విద్యార్థుల వయసు తరగతుల వారీగా 20 25 మార్చి 31 నాటికి 10 నుండి 13 సంవత్సరాల లోపు ఉండవలెనని, ఏప్రియల్ 1తేదీ కూడా పరిగించబడుతుందన్నారు.ఈ పైన పేర్కొన్న కటాఫ్ తేదీల వలన ఆదివాసీ గిరిజన విద్యార్థులు ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో 360 సీట్లు ఇంగ్లీష్ మీడియం, సి.బి.ఎస్.ఇ చదు వులకు ఎక్కువ మంది అప్లై చేసుకోవటానికి అవ కాశం కోల్పోతారన్నారు. కావున ఆదివాసీ గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠ శాలల్లో ప్రవేశాలకు అప్లై చేసుకోవడానికి 2025 ఆగస్ట్ 31తేదీని కటాఫ్ తేదిగా పెంచి నోటిఫికేషన్ ఇచ్చి ఆదివాసి గిరిజన విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం విద్య హక్కుచట్టం 2009 ప్రకారం బాల బాలి కలందరికీ ఉచిత నిర్బంధ విద్య అందించాలి. ఆర్టికల్ 21(ఏ) సెక్షన్ 15 ప్రకారం సాధారణ గడువు ముగిసిన తరువాత కూడా కచ్చి తంగా ఆగస్టు 31 పరిగణలోకి తీసుకోని విద్యా ర్థులను పాఠశాలల్లో చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.

### సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం

# వెంటనే అమలు చెయ్యాలి

**- కొవ్వూరులో జిల్లా కాంగ్రెస్ ఆద్వర్యంలో కంచాలు,గరిటెలతో "థాలి భజావో"నిరసన**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వూరు ఆర్డీవో ఆఫీస్ వద్ద కంచాలపై గేరుటలతో కొడుతూ "థాలి భజావో"నిరసన కార్యక్రమం చేసి సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డి ఆదేశాలనుసారం, తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి, కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎండి ఫసీ ఉల్లాబేగ్ వారి నాయకత్వంలో కొవ్వూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చు బుజ్జి బాబు పర్యవేక్షణలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటివరకు అమలు చేయలేదు. సూపర్ సిక్స్ పథకాలను వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయాలి అని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఓవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డిఓ), రెవెన్యూ డివిజన్ ఆఫీస్, కొవ్వూరు,తూర్పు గోదావరి జిల్లా వారికి ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు అయ్యేటట్టు చూడమని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున వినతి పత్రం సమర్పించడం జరిగింది. కంచాలపై గెరిటిలతో కొడుతూ ఈ "థాలి బజావో" నిరసన కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు రఫీ ఉలః బౌగ్,పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మార్టిన్ లూథర్, తూర్పు గోదావరి జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వరరెడ్డి,సాక పుల్లారావు,మట్ట సుబ్బారావు, టౌన్ ప్రెసిడెంట్ బుజ్జిబాబు, కరింకి వెంకటేశ్వరరావు, డాక్టర్ వడయార్,మోత శారద, భద్రం దొర,చిన్నం మురళీ కృష్ణ, సీనియర్ నాయ కులు ప్రభాకర్ చౌదరి,అబ్దుల్లా షరీఫ్,డాక్టర్ వడి యారు శ్రీను, జిల్లా, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అనుబంధ సంస్థల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## జగన్ పై వ్యవసాయశాఖ అధికారులకు తరగని మమకారం

### - వ్యవసాయ పరపతి సంఘాల బలోపేతానికి కృషి

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఐదేళ్లపాటు పనిచేసిన వ్యవసాయశాఖ అధికారులకు జగన్మోహన్ రెడ్డి పై తరగని మమకారానికి తార్కాణం మండలంలో రైతు సేవ కేంద్రాలు. ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపి ఏడు మాసాలు పూర్తయిన, ఆ అధికారులకు మాత్రం వైసిపి గూటి నుంచి ఎన్డీఏ గూటికి రాలేదని దానికి నిదర్శనంగా ఈ చిత్రం నిలుస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను, రైతు సేవ కేంద్రాలుగా మారుస్తూ జీవో జారీ చేసింది. దీనిలో భాగంగా పలు గ్రామాల్లో గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతు సేవా కేంద్రాల బోర్డులపై ఉన్న జగన్ చిత్రాన్ని, వైసిపి రంగులను పూర్తిగా మార్చి, రైతు సేవా కేంద్రాలుగా తీర్చి దిద్దారు. అయితే కోరుకొండ మండలం పశ్చిమ గోన గూడెం తదితర గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికా రులు మాత్రం నామమాత్రంగా రైతు సేవా కేం ద్రంగా మార్చి, జగన్ చిత్రాన్ని మాత్రం అలాగే ఉంచారు. దీనిని చూసిన పలువురు హాస్యస్పదంగా నవ్వుతూ ఈ




అధికారులకు ఇంకా జగన్ మీద మమ కారం తగ్గలేదని బహిరంగంగా వాపోతున్నారు. కోరు కొండ మండలంలో 23 రైతు సేవా కేంద్రా లపై బోర్డులను తక్షణమే మార్చాలని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఎన్డీఏ ప్రభుత్వం సహకార సంఘాలు బలోపేతం చేసే దిశగా రైతు సేవా కేంద్రాలను నామమాత్రంగా ఉంచి, ఇకనుంచి వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారానే విక్రయించడానికి చర్యలు ముమ్మరం చేస్తుంది.

## మధురపూడి విమానాశ్రయ ప్రమాద ఘటనను పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** మధురపూడి విమానాశ్రయం ప్రమాద ఘటన నేపథ్యంలో సాంకేతిక పరమైన అంశాలను గుర్తించి వాటి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తో కలిసి విమానాశ్రయ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విమానాశ్రయాల అభివృద్ధి కోసం అడుగులు



వేయడం జరుగుతోందన్నారు. నిర్ణీత కాలవ్యవధి నిర్ణయించి ఆలోగా పనులని పూర్తి చేసేలా కాంట్రాక్టర్ లకి ఖచ్చితంగా సమయ పాలన పాటించాలని ఆదేశించడం జరిగిందనీ తెలిపారు. ఇప్పటికే విజయవాడ విమానాశ్రయ పనులు జాప్యం కారణం టెండర్ రద్దు చెసి కొత్త టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి వారు చొరవ తీసుకోవడం పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేసేందుకు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఎక్కడా నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఉండేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## ఓటు విలువ తెలుసుకో నిజాయితీగా నడుచుకో

### ఓటు వేసి నిజాయితీని చాటుకో
### సమాజానికి సేవ చేసే నాయకుడిని ఎంచుకో

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** రాజవొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం ఆశ్రమ హై స్కూలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఓటు విలువ తెలుసుకో నిజాయితీగా నడుచుకో అంటూ నినాదాలు చేశారు. పాఠశాల విద్యార్థుల తో ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించడం మరియు ఓటు విలువ తెలియచేయడం జరిగింది. ప్రజాస్వామ్యం లో ఓటు వజ్రయుధం అని ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు. తెలియచేసారు. ఈ కార్యక్రమం లో పిడి ధర్మరాజు. వరప్రసాద్. కోటేశ్వరరావు. విజయబాబు. రాజుబాబు. సతష్. గంగన్న దొర. రాఘవ మరియు మిగిలిన సిబ్బంది పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఘనంగా జాతీయ వాటర్ల దినోత్సవం

### ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరు హక్కు మండల రెవెన్యూ అధికారి సత్యనారాయణ



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ రాజవొమ్మంగి మండల కేంద్రమైన రాజవొమ్మంగి గ్రామంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజవొమ్మంగి తాసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుదుమని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.తొలిత గ్రామ పురవీధుల్లో విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు అనంతరం రాజవొమ్మంగి అల్లూరి కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటర్లు తమ నమోదు చేసుకోవాలన్నారు విద్యార్థులు కుటుంబం సభ్యులు ఎవరైనా నమోదు చేసుకోని వాళ్ళు తప్పనిసరిగా నమోదు చేసు కోవాలని తాసిల్దార్ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదిగిరిశ్వరరావు మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు. నాయకులు కనిగిరి వీరబాబు. టిడిపి నాయకులు జెట్టి మధు. వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గిరిజన గ్రామంలో ఘనంగా నిర్వహించిన
# కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం





**మావోయిస్టు ప్రభావిత గ్రామంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించిన చింతూరు పోలీసులు..**
**వాలీబాల్ పోటీలు లో ఉత్సాహంగా పాల్గొన్న గిరిజన యువత**
**వైద్య శిబిరానికి కూడా విశేష స్పందన**













**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ ఆదేశాల తో అలాగే ఓ ఎస్ డి జగదీష్ అడహళ్లి మరియు చింతూరు ఏ ఎస్ పి శ్రీ పంకజ్ కుమార్ మీనా ఆధ్వ ర్యంలో శనివారం చింతూరు మండలం, పేగ పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం ను గణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్, మెడికల్ క్యాంప్ మరియు ప్రజలతో భోజనం కార్యక్రమాలను చింతూరు పోలీ సు అధికారులు నిర్వ హించారు. చింతూరు మండలం పేగ పంచాయతీ నందుగల గ్రామాలలో గల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవ్వడం అలాగే వారికి సరైన రవాణా సౌకర్యం లేకపోవడం మెరుగైన వైద్య సదుపాయం సకాలంలో అందక చాలామంది అనారోగ్యం తో బాధపడటం మరియు కనీసం మోబెల్ నెట్వర్క్ లేని ప్రాంతాలు మరియు ముఖ్య గ్రామాలకు అను సంధానం లేకపోవడం వంటి అసౌకర్యాలతో మెరుగైన జీవన విధానంకు నోచుకోని కారణంగా పోలీస్ శాఖ వారు, వారి కోసం అనేక సౌకర్యాల కల్పనలో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఈరోజు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది .ఈ మెడికల్ క్యాంపు నందు సుమారు 250 మంది వైద్య పరీక్షలు చేయించుకుని ,వైద్యం పొందారు. అదేవిధంగా ఏడుగురాళ్లపల్లి, పేగ మధ్య రోడ్డు పునరుద్ధరణ, చింతూరు నుండి అల్లిగూడెం వరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం నడుస్తున్నందున, ఈ బస్సు సౌకర్యాన్ని మల్లంపేట వరకు పొడిగిం చాలన్న కోరికను స్థానిక ప్రజలు కోరగా అందుకు చింతూరు ఏఎస్పీ సానుకూలంగా స్పందించి వారి కోరిక మేరకు త్వరలోనే ఆ రెండు కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నందు 20 టీమ్స్ పాల్గొని ఉన్నతమైన క్రీడా పటిమను, స్ఫూర్తిని ప్రదర్శించి ,అల్లిగూడెం గ్రామానికి చెందిన టీమ్స్ గెలుపొంది, వారికి నిత్యం ఉపక రించే స్మార్ట్ వాచెస్,షెల్డ్ లను వారికి అందించారు.పోలీసు వారు ఏర్పాటుచేసిన విందు లో సుమారు 800 మంది పాల్గొ న్నారు.పేగా పంచాయతీ సర్పంచ్ కార్యక్రమం లో మాట్లాడుతూ పోలీస్ మరియు వైద్యుల పరస్పర సహకారంతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని కొనియాడినారు. సిఆర్పిఎఫ్ ఏఓపి క్యాంపు ఏర్పాటు చేయడం ద్వారా పేగా పంచాయతీ గ్రామా లలో శాంతిభద్రతలు నెలకొ న్నాయని, చింతూరు పోలీసు వారి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడినారు. ఈ కార్యక్రమం నందు చింతూరు ఏఎస్పీ శ్రీ పంకజ్ కుమార్ మీనా సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండ్ శ్రీ చేతన్ బిఆర్, సిఐ నాగేంద్రప్రసాద్ చిం తూరు ఎస్సై పి రమేష్, అలాగే చింతూరు డిప్యూటీ డీ అండ్ ఎం హెచ్ ఓ డా. పుల్లయ్య, చిం తూరు ఏరియా ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ కోటి రెడ్డి, ఏడుగురాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసన్న, డా బాల నరసింహుడు, డా. గురుతేజ్, డా .శ్రీకాంత్ రెడ్డి, డా రాజశేఖర్ రెడ్డి, డా. శశికళ, డా. జోష్ణ, తదితరులు హాజరైనారు.

### అప్రోచ్ రోడ్లు పూర్తి కాకపోవటం వలన
## ఆటో ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి స్థానిక 99 బిల్డింగ్స్ వెళ్లే దారిలో అదుపుతప్పి ఆటో డ్రైవర్ కు గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పాడిశెట్టి వీరబాబు తల్లి రాఘవ కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తారు ఊరూరు తిరిగి కూరగాయలు అమ్ముకొని తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో 99 క్వార్టర్స్ వెళ్లే దారిలో జాయింట్ రోడ్స్ అసంపూర్ణంగా పూర్తిగా కుండా ఉండటంతో మెటల రాళ్లు పైకి లేచి ఉండడంతో ఆటో అదుపుతప్పి వీరబాబు కి తీవ్ర గాయాలయ్యాయి ఈ రోడ్డు పూర్తి కాకపోవడం వల్లే ఈ ఆటో అదుపుతప్పి ఈ యాక్సిడెంట్ జరగటం వలన ఎడమ భుజం తలకు తీవ్ర గాయం అయింది ఇలా జరగడానికి ముఖ్య కారణం రోడ్డు అసంపూర్ణంగా ఉండటం వలన యాక్సిడెంట్ జరిగిందని చుట్టుపక్కల ప్రజలు వాపోతున్నారు. సంబంధిత హైవే అధికారులు వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డుని వెంటనే స్పందించి రోడ్డు పని పూర్తి చేస్తే ప్రమాదాలు బారిన పడకుండా ఉండొచ్చని చుట్టుప్రక్కల ప్రజలు వాపోతున్నారు

### ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరు
## ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలి

**చింతూరు ఐ.టి.డి.ఏ ప్రోజెక్ట్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్**







**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి, ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చింతూరు ఐ.టి. డి.ఎ ప్రోజెక్ట్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ శ్రీ అపూర్వ భరత్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సంద ర్భంగా చింతూరు మండల రెవెన్యూ విభాగం, తహసీల్దార్ యస్. చిరంజీవి బాబు ఆధ్వర్యంలో చింతూరు ఐ.టి.డి.ఎ. కార్యాలయం నుండి చింతూరు సెంటర్ వరకు ప్లకార్డులు, నినాదాలతో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. తొలుత శ్రీ అపూర్వ భరత్ పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి తాను కూడా ర్యాలీలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పి.అంబేద్కర్, తహసీల్దార్ కార్యాలయం నుండి విఘ్నేష్,మల్లు దొర, రామచంద్ర, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ మీరా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, అధ్యాపకులు యం.శేఖర్, జి.వెంకట రావు, యన్.యస్.యస్.ఆఫీసర్ జి.సాయి కూమార్, యస్.అప్పనమ్మ, ఆర్.సిహెచ్. నాగే శ్వరరావు, యన్. రమేష్,బి.శ్రీనివాసరావు, యన్. వి.వి. యస్. యన్.మూర్తి,. జె.ఎలిజబెత్, బి.అప్పల నాయుడు, కె.గణేశ్, డి.శ్రీనివాసరావు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యా ర్థులు పాల్గొన్నారు. అనంతరం ఐ.టి.డి.ఎ. సెమినార్ హాల్లో నిర్వహించిన అవగాహన సద స్సులో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగంపై వక్తలు అవగాహన కల్పించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వం, క్విజ్ పోటీల విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇరువురు సీనియర్ ఓటర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ అపూర్వ భరత్ ఘనంగా సన్మానించారు.

### 29న జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభల
## ప్రచార జాతాను జయప్రదం చేయండి


**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరావు**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 29వ తేదీన నాలుగు మండలాల్లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభల ప్రచార జాతాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని గన్నవరం గ్రామంలో జి హరి అధ్యక్షతన శనివారం మండల కమిటీ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాయకులు మర్లపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సమంజసంగా లేదని నిర్వాసితులందరికీ న్యాయం చేయలేక పోతున్నారని అన్నారు. 2022 జూలై గోదావరి వరద ముంపు ఆధారంగా చేసుకుని పోలవరం నిర్వాసితుల ముంపు జాబితాను తయారు చేయాలని సిపిఎం పోరాటాలు చేసిందని, ప్రభుత్వానికి విజ్ఞా పనలు , వినతులు అందజేసిందని తెలిపారు. కానీ వాస్తవ ముంపును పరిగణలోకి తీసుకోకుండా గత ప్రభుత్వాలు ఇచ్చిన కాంటూరు లెక్కల ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం ఇస్తున్నారని అన్నారు. 10 సంవ త్సరాల క్రితం ప్యాకేజీని ఇప్పుడు చెల్లిస్తున్నారని , కానీ ఈ పది సంవత్సరాల నుండి పెరిగిన జీవన ప్రమాణాల కనుగుణంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ 10 లక్షలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే నిర్వాసితుల కాలనీలు కూడా అసంపూర్తిగా ఉన్నాయని , వాటిని పూర్తి చేయకుండా నిర్వాసితులను తరలిస్తామనడం సమంజసం కాదన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా పోలవరం నిర్వాసితుల సమస్యలపై ప్రచార జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రచార జాతాను జయప్రదం చేసి నిర్వాసితుల గోడును మరోసారి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసు కళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాక అర్జున్ దొర, మండల కమిటీ సభ్యులు ఐవి, పులుసు బాలకృష్ణ, ఐ పద్మ, హుస్సేన్, కారం జయమ్మ పాల్గొన్నారు.

## లక్ష డప్పులు , వేల గొంతులు కార్యక్రమానికి హరిదాస్ కుల సంఘం మద్దతు

**- హరిదాస్ సంఘం నాయకులు పోయిన ప్రశాంత్ , నీలాల శ్రీను**



**ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** సామాజిక ఉద్యమ పరివర్తకులు, మహాజననేత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైద రాబాదు నగరంలో తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్ర మానికి తమ పూర్తి సంఘీభావం మద్దతు ఉంటుందని హరిదాస్ సంఘం నాయకులు పోయిన ప్రశాంత్, నీలాల శ్రీను తెలిపారు. స్థానిక ఆదర్శనగర్ కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో హరిదాస్ కుల సంఘం సభ్యులు మాట్లాడుతూ తమ కులంలో పుట్టిన మేకల లత సామాజిక ఉద్యమాలకు ప్రతీకగా ఉన్న మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో పయనిస్తూ హరిదాసు సంఘం నుండి మద్దతు కోరడంతో మందకృష్ణ మాదిగ పోరాటం న్యాయబద్ధమైన పోరాటం కాబట్టి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టడం , వెనుకబాటుకు గురవుతున్న అన్ని కులాలకు సామాజిక న్యాయం చేకూర్చే విధంగా ప్రజా పోరాటాలు చేసినందుకు తమ సంఘం నుండి మద్దతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్ , మహాజన మహిళా సమైక్య నాయకులు కొచ్చర్ల కుమారి , కొప్పుల నాగమణి , తోకల సమత , నీలాల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ తరపున అగ్ని కి ఆహుతి అయిన ఇంటి సభ్యులకు
## 12500 రూపాయలు, నిత్యావసరాలు వితరణ



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన బల్లెం రమణయ్య ఇళ్ళు పూర్తిగా దగ్ధం అవ్వడం వలన సర్వం దాదాపు 3 లక్షల రుపాయల ఆస్తి నష్టం తో పాటు,వారి పిల్లలు ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డులు పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయారు. కూనవరం మండల జనసేన పార్టీ మండల కమిటీ కూనవరం మండలం లో ఉన్న జనసైనికులు అందరూ కలిసి 12500 రూపాయలు తో పాటుగా బియ్యం, పప్పు, కూరగాయలు నిత్యావసరాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్, మండల ఉపాధ్యక్షులు బద్రి, కూనవరం సర్పంచ్ హేమంత్, టౌన్ ప్రెసిడెంట్ యాలం శ్రీకాంత్, కుచ్చలపాటి వాసు, శ్రీరామ్,పవన్, విజయ్, బాబీ, సాయి, రాంబాబు, వీరబాబు, చిన్ని, దుర్గా, ప్రేంసాగర్ అశోక్, సంతోష్, నోముల అప్పన్న,బల్లెం సుధాకర్,వంశీ, కుచ్చలపాటి రాంకీ, రాము, క్రాంతి కుమార్, వెంకట్, ప్రశాంత్, సాయికుమార్, బాలు,కౌశిక్, మణి కుమార్, లక్ష్మణ్, సాహిత్, మోహన్, నందు తదితరులు ఉన్నారు.

## టిడిపి సభ్యత్వాల నమోదులో రాష్ట్రస్థాయిలో 28వ స్థానం


**- క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్న బాచినేని శ్రీకాంత్**
**- అధినేత చంద్రన్న చేతుల మీదుగా ప్రశంసల వెల్లువ**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** అరకు పార్లమెంటు పరిధి రంపచోడవరం నియోజ కవర్గం చింతూరు ఏజెన్సీలోని ఎటపాక మండ లంలో 2257 మందితో టిడిపి సభ్యత్వాలు నమోదు చేయించి రాష్ట్రస్థాయిలో 28వ స్థానంలో నిలిచినట్లు ఐ టీడీపీ మండల ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి కేంద్ర కార్యాల యం ద్వారా టిడిపి సభ్యత్వ నమోదులో రాష్ట్ర స్థాయిలో 250 మందిని ఎంపిక చేయగా అందులో ఆఖరు స్థానంలో ఒంగోలు పార్లమెంటు కనిగిరి నియోజకవర్గం ఎంపిక కాగా, రంప చోడవరం నియోజకవర్గం 28వ స్థానంలో బాచినేని శ్రీకాంత్ నిలవడంతో టిడిపి శ్రేణులు అభినం దిస్తున్నారు. అంతేకాకుండా గతంలోనూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బాచినేని శ్రీకాంత్ పలు ప్రశంసలు కూడా అందుకున్నారు. బాచినేని శ్రీకాంత్ గతంలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులో భాగంగా చేపట్టిన పార్టీ నిరసన కార్యక్రమాల్లోనూ, సార్వత్రిక ఎన్నికల సమ యంలో రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపి గెలుపు కోరుతూ ఎటపాక మండలంలో క్రియా శీలకంగా తన వంతు పనిచేశారు. టిడిపి అధికా రంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో సైతం పార్టీ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేస్తూ ఎంతో చురుకుగా వ్యవహరిస్తున్న బాచినేని శ్రీకాంత్ ను విలీన మండలాల్లోని తెలుగు తమ్ముళ్లు సైతం అభినం దిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఒక క్రియాశీలక కార్యకర్తగా బాచినేని శ్రీకాంత్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలోనూ తన వంతు పాత్రను చురుకుగా పోషిస్తున్నారని అనడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదేమో.

### వికలాంగుల పెన్షన్లు వెరిఫికేషన్ లు
### చింతూరు ఐటీడీఏ పరిధిలో గల ఏరియా ఆసుపత్రిలో నే జరగాలి

**- సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరావు,పాయం సీతారామయ్య**



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం లో సిపిఎం కార్యాలయం నందు జరిగిన సమావేశంలో జిల్లా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను కుదించే చర్యలో బాగంగా ఏ విధంగా కుదించాలో తెలియక గతంలో వికలాంగ సర్టిఫికెట్ ఇచ్చిన వారిని వెరిఫికేషన్ కోసం సుదూర ప్రాంతాలు నుండి కొండలు గుట్టలు దాటి 150 కిలో మీటర్లు దూరంలో ఉన్న రంపచోడవరం పిలిపించటం సమంజసం కాదని అభివర్ణించారు. తక్షణమే చింతూరు ఏరియా ఆసుపత్రిలో నాలుగు మండలాల వికలాంగుల సర్టిఫికేషన్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేకల నాగే శ్వరావు పాయం సీతారామయ్య మండల కమిటీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాస్ శాఖ కార్యదర్శి కొండా ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం మాంసం విక్రయాలు నిలిపివేయాలి

**- ఎటపాక తహశీల్దార్ కారం సుబ్బారావు సూచన**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల పరిధిలో మాంసం విక్రయాలు నిలిపి వేయాలని వ్యాపార స్తులకు ఎటపాక తహసిల్దార్ కారం సుబ్బారావు శనివారం పత్రికా ముఖంగా సూ చించారు. మాంసం విక్రయాలు చేసే వ్యా పారులు ఒక్కరోజు ఎక్కడా, ఎటువంటి మాంసం విక్రయాలు చేయవద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా మాంసం విక్రయాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుం టామన్నారు.

రెవెన్యూ సిబ్బంది అన్ని ప్రాంతాలపై నిఘా ఉంచు తారన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వ్యా పారస్తులు సహకరించాలని ఎటపాక తహశీల్దార్ కారం సుబ్బారావు కోరారు.

సినీ వాయిస్ CINEMA

# అర్చన సింగ్ రాజ్‌పుత్ స్టైల్



అర్చన సింగ్ రాజ్‌పుత్ బాలీవుడ్‌లో ప్రతిభావంతులైన నటి. ఆమె అస్సాంలోని దిగ్‌బోయ్‌లో జన్మించింది. అర్చన టీవీ షోలలో పని చేసింది. ఆమె చెప్పుకోదగ్గ పాత్రలలో ఒకటి "బహు హమారీ రజనీకాంత్". ఆమె అనేక వాణిజ్య ప్రకటనలలో కూడా కనిపించింది. అదనం గా, ఆమె అనేక ప్రసిద్ధ బ్రాండ్‌లకు మోడలింగ్ చేసింది. అర్చన పలు సినిమాల్లో నటించింది. ఆమె చిత్రాలలో కొన్ని "మరో ప్రస్థానం" మరియు "నేకెడ్: ది లస్ట్" ఉన్నాయి. తన ఇటీవలి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, అర్చన తన స్టైలిష్ దుస్తులను చిత్రీకరించింది. ఆమె అందమైన చెకర్డ్ బికినీ టాప్‌పై బ్లేజర్‌ను ధరించింది. ఆమెకు సరిపోయే స్కర్ట్‌ను ఎంపిక చేసుకుంది మరియు ఆమె తన దుస్తులను ట్రెండీ వైట్ బూట్‌లతో పూర్తి చేసింది. ఈ బూట్‌లు ఆమె మొత్తం శైలికి ఆధునిక టచ్‌ని జోడిస్తాయి. ఆమె జుట్టు మెత్తని తరంగాలలో ప్రవహిస్తూ ఆమె ముఖాన్ని అందం గా తీర్చిదిద్దింది. పింక్ బ్యాక్‌గ్రౌండ్ ఆమె ధరించే శక్తి వంతమైన రంగులను పెంచుతుంది. ఈ చిత్రాలలో ఆమె ఫ్యాషన్ యొక్క నిధిలా కనిపిస్తుంది.


## విశ్వంభరకి స్పెషల్ డేట్ ఫిక్స్?



మెగాస్టార్ చిరంజీవి 2025 సంక్రాంతికి 'విశ్వంభర' సినిమాతో రావాల్సింది. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో పాటు ఇతర కారణాల వల్ల వాయిదా పడింది. చిరంజీవి సినిమా ఎప్పుడు వస్తుందా అంటూ మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ మేకర్స్ మాత్రం ఇప్పటి వరకు విడుదల తేదీ విషయమై క్లారిటీ ఇవ్వడం లేదు. విశ్వంభర సినిమాను సమ్మర్‌లో విడుదల చేస్తామని అంటున్నారు కానీ ఇప్పటి వరకు అందుకు సంబంధిం చిన తేదీని ప్రకటించకపోవడంతో అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో సినిమా విడుదల తేదీ విషయంలో ఆసక్తికర ప్రచారం ఒకటి సోషల్ మీడియాలో జరుగుతోంది. విశ్వంభర సినిమాను మే 9న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## తండేల్ ట్రైలర్ వచ్చేది ఎప్పుడంటే..

తండేల్ చిత్రానికి సంబంధించి ప్రతీ చిన్న అప్డేట్ కూడా ఫ్యాన్స్‌లో మంచి హైప్ క్రియేట్ చేస్తోంది. అక్కినేని నాగచైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ భారీ చిత్రం విడుదలకు దగ్గరపడుతుండటంతో, ట్రైలర్ కోసం అభిమా నులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు, గ్లింప్స్ సినిమాపై ఉన్న అంచనాలను రెట్టింపు చేశాయి. ముఖ్యంగా దేవిశ్రీ ప్రసాద్ స్వరపరిచిన పాటలు ఇప్పటికే మ్యూజిక్ ఛార్ట్స్‌లో ట్రెండ్ అవుతున్నాయి. తాజాగా, చిత్ర యూనిట్ ట్రైలర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. జనవరి 28న తండేల్ ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ ప్రకటనతో పాటుగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌లో నాగచైతన్య మాస్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. అతని చేతిలో రక్తంతో తడిసిన బకెట్ ఉండటంతో, సినిమాలోని భావోద్వేగం, ఇంటెన్సిటీ పై మరోసారి హైప్ పెరిగింది. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ




చిత్రంలో నాగచైతన్య అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమాలో సాయి పల్లవి ప్రధాన పాత్రలో నటిస్తుండగా, వారి కెమిస్ట్రీ లవ్ కూడా ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇప్పటికే ఈ జంటకి ఉన్న క్రేజ్ కారణంగా, ప్రేక్షకులు ఈ సినిమాలో వారి కెమిస్ట్రీ ఎలా ఉండబో తుందో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బన్నీ వాసు నిర్మాణంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. తండేల్ అనేది కేవలం ఒక సినిమా కాదు, ఇది ప్రేక్షకుల హృదయాలను తాకేలా సరికొత్త ఎమోషనల్ రైడ్‌గా ఉండబోతుందని చెబుతోంది.

క్రీడా వాయిస్

## డబ్ల్యుఎఫ్ఐకు యూడబ్ల్యూడబ్ల్యూ వార్నింగ్



రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ)కు వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) సమాఖ్య పాలక మండలి వార్నింగ్ ఇచ్చింది. సమాఖ్య వ్యవహారాల్లో రాజకీయ జోక్యాన్ని త్వరగా ముగించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. లేదంటే మళ్లీ సస్పెన్షన్ వేటు విధించాల్సి వస్తుందని పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ స్వయంప్రతిపత్తితో పని చేయాలని వెల్లడించింది. ఈ మేరకు యూడబ్ల్యూడబ్ల్యూ ప్రెసిడెంట్ నేనాద్ లాలోవిక్.. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్‌కు లేఖ రాశారు. "భారత రెజ్లింగ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిథ్యం వహించే విషయమై మాకు సరైన విధానం కావాలి. జాతీయ సమాఖ్యల కోసం పబ్లిక్ గ్రాంట్స్ ను వినియోగించే విషయమై మినహా, సమాఖ్య వ్యవహారాల్లోని అంతర్గత విషయాల్లో పబ్లిక్ లేదా పొలిటికల్ అథారిటీస్ జోక్యాన్ని యూడబ్ల్యూడబ్ల్యూ అంగీకరించదు. యూడబ్ల్యూడబ్ల్యూ రాజ్యంగంలోని 6.3 ఆర్టికల్ స్వయంప్రతిపత్తి వ్యవస్థ, స్వేచ్ఛను ఇచ్చింది. అది కచ్చితంగా ఫెడరేషన్స్ లోని ప్రతిఒక్కరూ పాటించాలి. కాబట్టి పూర్తి స్వయంప్రతిపత్తితో పనిచేయలేకపోతే, గతంలో విధించిన సస్పెన్షన్ ను మళ్లీ విధించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది." అని లాలోవిక్ లేఖలో పేర్కొన్నారు.ఒకవేళ యూడబ్ల్యూడబ్ల్యూ రాజకీయ జోక్యం కారణంగా డబ్ల్యూఎఫ్ఐని సస్పెండ్ చేస్తే భారత రెజర్లు భవిష్యత్ లో అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనే అర్హతను కోల్పోతారు. "ఇప్పటికే నేషనల్ క్యాంప్స్ ను సస్పెన్షన్ కారణంగా హోల్డ్ లో ఉంచారు. కాబట్టి మంత్రిత్వ ఖాఖ ఈ సస్పెన్షన్ సమస్యకు ముగింపు పలకపోతే, డబ్ల్యూఎఫ్ఐపై వేటు పడుతుంది. దీని వల్ల క్రీడవ్యవస్థకు, దేశంలోని రెజ్లర్లకు భారీ నష్టం కలుగుతుంది." అని డబ్ల్యుఎఫ్ఐకి చెందిన ఓ ప్రతినిధి అన్నారు. 2023 ఆగస్టులో భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వాన్ని నిరవధికంగా సస్పెండ్ చేసింది వరల్డ్ రెజ్లింగ్.

## విజేతగా మనోడే.. 18 మ్యాచుల్లో 36 వికెట్లు

ఐసీసీ టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ విజేతను ప్రకటించింది ఐసీసీ. టీమిండియా పేసర్ అర్షదీప్ సింగ్ ఈ అవార్డును గెలుచుకున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి భారత్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, జింబాబ్వే నుంచి ఒక్కొక్కరు చొప్పున ఈ ప్రతిష్టాత్మక అవార్డు రేసులో నామినేట్ అయ్యారు. ట్రావిస్ హెడ్, సికందర్ రాజా, బాబర్ ఆజం, అర్షదీప్ సింగ్ ను నామినేట్ చేసింది ఐసీసీ. వీరిలో నుంచి తాజాగా అర్షదీప్ సింగ్ విజేతగా నిలిచినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ పేర్కొంది. యువ పేసర్ అర్షదీప్ సింగ్ చాలా కాలంగా టీ20 క్రికెట్‌లో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. 2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ లోనూ మంచి ప్రదర్శన చేశాడు. ఎనిమిది మ్యాచ్‌ల్లో 7.16 ఎకానమీతో 17 వికెట్లు పడగొట్టాడు. ఈ మెగా టోర్నీలో కీలక పాత్ర పోషించిన అతడు.. 2024లో అత్యంత కీలకమైన వికెట్ టేకర్‌గానూ అవతరించాడు. మొత్తంగా 18 మ్యాచ్‌ల్లో 13.50 సగటుతో 36 వికెట్లు తీసి అదర గొట్టాడు. అటు పవర్‌ప్లే, ఇటు డెత్ ఓవర్లలో ప్రధానంగా బౌలింగ్ చేసి బ్యాటర్లకు చెమటలు పట్టించాడు. 2024 సంవత్సరాన్ని 7.49ఎకానమీ రేటుతో ముగించాడు. యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో (4/9) సంచలన బౌలింగ్ చేశాడు అర్షదీప్ సింగ్. టీమిండియా తరఫున పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు (97) తీసింది కూడా అర్ష్‌దీ సింగే. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో రెండు వికెట్లు తీసి ఈ ఘనతను అందుకున్నాడు. మరో 3 వికెట్లు తీస్తే టీ20ల్లో 100



వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా నిలుస్తాడు.ఓ క్యాలెండర్ ఇయర్‌లో ప్రపంచంలో అర్ష్‌దీప్ కన్నా నలుగురు ఆటగాళ్లు మాత్రమే ఎక్కువ %ు20×% వికెట్లు పడగొట్టారు. వారిలో సౌదీ అరేబియాకు చెందిన ఉస్మాన్ నజీబ్ (38), శ్రీలంకకు చెందిన వనిందు హసరంగా (38), యూఏఈకు చెందిన జునైద్ సిద్ధిక్ (40), హాంకాంగ్‌కు చెందిన ఎహ్సాన్ ఖాన్ (46) ముందున్నారు. ఈ బౌలర్లలో, హసరంగ మాత్రమే పూర్తి సభ్య దేశం తరఫున ఆటగాడు.అంతకుముందు మెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024 జట్టును ఐసీసీ ప్రకటించింది. ఇందులో ఏకంగా నలుగురు భారత ప్లేయర్లకు చోటు దక్కడం విశేషం. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు హార్దిక్ పాండ్య, బుమ్రా, అర్షదీప్ ను ఎంపిక చేసింది. 11 మందితో కూడిన ఈ జట్టుకు రోహిత్ శర్మను కెప్టెన్ గా ప్రకటించింది.

## కుంభమేళలో కోహ్లి, రోహిత్.. సంజూ, సూర్యకుమార్ కూడా !



ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తుతున్న సంగతి తెలిసిందే. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలోనే మన టీమిండియా స్టార్ క్రికెటర్లు కూడా ఈ మహా కుంభమేళాను సందర్శించారంటూ!.. కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇంగ్లాండ్‌తో రెండు టీ20 ప్రారంభం ముందు సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్ కూడా ఈ కుంభమేళాను సందర్శించినట్లు ఫొటోలు కనిపిస్తున్నాయి. ఈ ఫొటోలు చూస్తే వారు నిజంగానే సందర్శించినట్లు అనిపించేలా ఉన్నాయి.అయితే ఇదంతా ఏఐ(కృత్రిమ మేధ) మాయ. దీని సాయంతోనే ఈ మధ్య కాలంలో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఎన్నో చిత్రాలు, వీడియోలు కూడా ఈ మధ్య కాలంలో నెట్టింట్లో వైరల్ గా మారుతున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు మన టీమిండియా స్టార్ క్రికెటర్లు కుంభమేళాను దర్శించుకున్నట్లుగా ఫొటోలను క్రియేట్ చేస్తూ వాటిని సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'క్రికెటర్లు మహా కుంభమేళాకు వెళితే' అని క్యాప్షన్ రాసి వాటిని పోస్ట్ చేశారు. అవి నెటిజన్లను, క్రికెట్ ప్రియులను బాగా ఆకట్టుకుంటున్నాయి.ఈ ఫొటోల్లో స్టార్ క్రికెటర్లు ధోనీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు హార్దిక్ పాండ్య, బుమ్రా, రిషభ్ పంత్, సంజూ శాంసన్, జైశ్వాల్, సూర్య కుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ తదితరులు కాషాయ దుస్తుల్లో కనిపించారు. వీరంతా కుంభమేళాను దర్శించుకున్నట్లుగా ఫొటోలను క్రియేట్ చేశారు. మీరు ఓసారి ఈ ఫొటోస్ ను సరదాగా చూసేయండి.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com